క్లుప్తంగా...

నేడు కరెంటు సరఫరా ఉండని ప్రాంతాలు

చార్మినార్: విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆస్మాన్‌ఘడ్ సీబీడీ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. మూన్ స్టార్, రెయిన్‌బజార్ విద్యుత్ ఫీడర్‌ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, నెహ్రూనగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, ఎస్సార్టీ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ సరాఫరాలో అంతరాయం

అఫ్జల్‌గంజ్: 11 కేవీ ఉస్మాన్‌గంజ్, గౌలిగూడ, జాంబాగ్ విద్యుత్ ఫీడర్ల పరిధిలోని అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్, సీనా హోటల్ కాంప్లెక్స్, అన్నపూర్ణ కాంప్లెక్స్, అశోక్‌బజార్, నేషనల్ హోటల్, తారా ఇంటర్నేషనల్ హోటల్, నవరంగ్ కాంప్లెక్స్, జాంబాగ్, సందర్శిని హోటల్, కార్పొరేషన్ బ్యాంక్ తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 11 కేవీ విక్టరీ ప్లే గ్రౌండ్, ఫైర్ స్టేషన్ విద్యుత్ ఫీడర్ల పరిధిలోని సాయిబాబా దేవాలయం, రంగ్‌మహల్ మెయిన్ రోడ్, పత్తర్, అమృత్‌బార్, గౌలిగూడ గురుద్వారా, ఫైర్ స్టేషన్, గోల్డెన్ ప్రెస్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

చార్మినార్: విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమర్ కాలనీ, అన్వర్ మిర్చి ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తీగలకుంట, ఎంసీహెచ్ కాలనీ ఫీడర్ల పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, నవాబ్‌సాబ్‌కుంట, జహనుమా ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు, సి-బ్లాక్, బాబానగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, జూపార్కు, ముస్తాఫానగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

శాంతినగర్ ఐటీఐ ప్రాంగణంలో జాబ్‌మేళా 5న

నాంపల్లి: హైదరాబాదు జిల్లా పరిధిలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఈ నెల 5న శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ ఐటీఐ శాంతినగర్ హైదరాబాదు ప్రాంగణంలో పలు కంపెనీలలో అప్రెంటీస్‌షిప్ శిక్షణ, జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ శాంతినగర్ ప్రిన్సిపాల్ పసుపులేటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు బయోడేటా ఫామ్‌తో పాటుగా సంబంధిత విద్యార్హత జిరాక్స్ కాపీలు, ఆధార్, పాన్‌కార్డులను జతపరిచి జాబ్‌మేళాకు హాజరు కావాలన్నారు.

సీపీఎం నాయకుడిపై రౌడీషీట్ ఎత్తివేయాలి

గోల్కొండ: అహ్మద్‌నగర్ డివిజన్ సీపీఎం నాయకుడు అర్షద్ అహ్మద్‌పై పోలీసులు అక్రమంగా రౌడీషీట్ తెరిచారని దానిని వెంటనే ఎత్తివేయాలని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం అహ్మద్‌నగర్ డివిజన్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎంఐఎం నాయకుల అక్రమాలను అర్షద్ అహ్మద్ ఎదిరించినందు వల్లే ఆయనపై హుమాయూన్‌నగర్ పోలీసులు రౌటీషీట్ తెరిచారని ఆయన ఆరోపించారు. మజ్లిస్ నాయకుల ప్రోద్బలంతోనే పోలీసులు రౌడీషీట్ తెరిచారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సి.మల్లేష్, ఆర్.వెంకటేష్, బి.శంకర్, వెంకటస్వామి, హర్షద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

గౌలిపురా: మెట్రో రైలు మార్గాన్ని కొత్త లైన్ల నిర్మాణానికి, ఆర్టీసీ ఉద్యోగులందరికి ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా గురువారం యాకుత్‌పురా నియోజకవర్గం గౌలిపురా చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు బొడ్డు సరిత సాయిబాబా ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలను పంచి పెట్టి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించడం సంతోషకరమన్నారు.

నేడు కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

చార్మినార్: ఈ నెల 3వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని తెలంగాణ సిటీజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9.30 గంటలకు వేడుకలు నిర్వహించనున్నట్లు కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. శాలిబండ పోస్టాఫీస్ నుంచి మహంకాళి టెంపుల్, లాల్ దర్వాజా, ఫూల్‌బాగ్ చమాన్ నుండి శారద విద్యాలయం కాలేజీ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తారన్నారు.

ఈ రోడ్లపై వెళ్లేదెలా..?

పాతబస్తీలో ధ్వంసమైన రోడ్లు



ఘాన్సీబజార్‌లో గుంతలమయంగా మారిన ప్రధాన రోడ్డు



మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ ప్రధాన రోడ్డులో...

చార్మినార్: జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ శిథిలావస్థకు చేరడంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఇటీవల దంచి కొడుతున్న భారీ వర్షాలకు డాంబర్ రోడ్లు కొట్టుకుపోయి గౌతులమయంగా మారాయి. వర్షపు నీరు గుంత్లోల చేరడంతో ఎక్కడ గోతులున్నాయో... తెలియని అయోమయ పరిస్థితుల్లో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ పరిధిలో సర్కిల్-6 (మలక్‌పేట్), సర్కిల్-7 (సంతోష్‌నగర్), సర్కిల్-8 (చాంద్రాయణగుట్ట), సర్కిల్-9 (చార్మినార్), సర్కిల్-10 (ఫలక్‌నుమా), సర్కిల్-11 (రాజేంద్రనగర్)లున్నాయి. ఈ ఆరు సర్కిళ్ల పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్లు అక్కడక్కడా ఇప్పటికే శిథిలావస్థకు చేరుకొని ఉండగా.. ప్రస్తుతం దంచి కొడుతున్న వర్షాలతో గౌతులమయమ్యాయి. కొన్ని ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ... జోరుగా కురుస్తున్న వర్షాలకు తిరిగి గోతులమయంగా మారాయి. ఒక ప్రాంతానికి ఒకటే రహదారి ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో శిథిలావస్థకు చేరినప్పటికీ.. అటు వైపు నుంచి రాకపోకలు సాగించాల్సిన అవసరం ఏర్పడుతుందని.. దీంతో వాహనాలు గౌతుల్లో దిగబడి కుదిపేస్తుండటంతో అనారోగ్యాలకు గురవుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకున్నాం



చార్మినార్ జోనల్ పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనుల కోసం తగిన చర్యలు తీసుకున్నాం. అక్కడకక్కడ కొత్తగా రోడ్లను నిర్మించాం. అంతర్గత రోడ్లలో మరమ్మతులు సైతం నిర్వహించాం. ఇటీవల జరిగిన ఆషాఢమాసం బోనాల జాతర ఉత్సవాలతో పాటు మొహర్రం సంతాప దినాల సందర్భంగా రోడ్ల మరమ్మతులు నిర్వహించాం. వర్షం వెలిసిన వెంటనే ఇంకా అవసరమైన చోట మరమ్మతులు నిర్వహిస్తాం.

– వెంకన్న, జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్.

పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ కమిషనర్



జీహెచ్ఎంసీ కమిషనర్‌తో కలిసి సూరం చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ

చాంద్రాయణగుట్ట: నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. కొన్ని డివిజన్లలో పనులు మధ్యలోనే ఆగిపోవడం...మరికొన్ని డివిజన్లలో నత్తనడకన సాగుతుండడం....కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఫలక్‌నుమా జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కళాశాల భవనం, స్టేడియం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బండ్లగూడలోని సూరం చెరువును పరిశీలించి సుందరీకరణ పనుల విషయమై చర్చించారు. బండ్లగూడ చౌరస్తా నుంచి ఎర్రకుంట వరకు రోడ్డు విస్తరణ పనులు, గుర్రం చెరువు దిగువ నుంచి సన్నీ గార్డెన్ వరకు కొనసాగుతున్న ఎస్ఎన్‌డీపీ నాలా పనులను కూడా అధికారులకు చూపించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న, చాంద్రాయణగుట్ట కార్పొరేటర్లు ఫహద్ బిన్ అబ్దాద్ పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు

గోల్కొండ: గుడిమల్కాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుందని బీజేపీ నాయకుడు దేవర వంశీ అన్నారు. బుధవారం ఆయన గుడిమల్కాపూర్ లోని వాంబే కాలనీలో రూ.2.80 లక్షల వ్యయంతో వ్యయంతో పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల కోసం తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నందకిశోర్ వ్యాస్ బిలాల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు

అబిడ్స్: బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమాలకు ఆకర్షితులై పలు పార్టీల వారు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. అబిడ్స్ మురళీధర్‌బాగ్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో నందకిశోర్‌వ్యాస్ బిలాల్ ఆధ్వర్యంలో చేరారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలంతా ప్రగతి, అభివృద్ధిని చూసి కేసీఆర్ ప్రభుత్వం వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమంలో అనిత, ధన్‌రాజ్, పప్పుమాత్రే పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సయ్యద్ ఆహ్మద్ పాషా ఖద్రీ, కార్పొరేటర్లు

యాకుత్‌పురా: ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ సూచించారు. తలాబ్‌కట్టా షాజహాన్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో చార్మినార్ మండల పరిధలో షాదీ ముబారాక్ పథకం ద్వారా మంజురైన 156 చెక్కులను ఆయన స్థానిక కార్పొరేటర్లు, మండల అధికారులతో కలసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు డాక్టర్ సమీనా బేగం, నస్రీన్ సుల్తానా, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, అలాందార్ వాలాజాహి తదితరులు పాల్గొన్నారు.

టీవీవీపీ చట్టాన్ని రద్దు చేయాలి

సుల్తాన్‌బజార్: ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ వైద్య విధాన పరిషత్ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో టీఎస్ సెకండరి హెల్త్ సర్వీస్ ఏర్పాటు చేసి ఉద్యోగుల జీతాలు ట్రెజరి ద్వారా వచ్చేటట్లు ప్రభుత్వం చొరవ చూపాలని తెలంగాణ తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారం కోఠిలోని వైద్య విధాన పరిషత్‌లో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులను ప్రత్యేక గ్రాంట్ ద్వారా నిర్వహిస్తున్నారన్నారు. కానీ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీవీవీపీ చట్టాన్ని రద్దుచేశారని తెలిపారు. దానిని ఏపీ సెకండరి హెల్త్‌కేర్ సర్వీసెస్‌గా మార్చి పూర్తి ప్రభుత్వ ఆరోగ్య విభాగంగా మార్చడానికి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ విభాగంలో అన్ని కొత్త జిల్లాలకు కలిపి మొత్తం 33 డీఎంహెచ్ఓ పోస్టులు మంజూరు చేశారని, అలాగే తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో కూడా జిల్లాకు ఒక బీసీహెచ్ఎస్ పోస్టును మంజూరు చేయాలని కోరారు.

ఈవీఎంలపై అవగాహన



అబిడ్స్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లపై అబిడ్స్ జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. మాజీ కార్పొరేటర్, నగర గ్రంథాలయ డైరెక్టర్ మమతా గుప్తా ఎక్ట్రానిక్ మిషిన్‌ను పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థమే ఈ అవగాహన కార్యక్రమం కల్పించిందన్నారు.

అర్హులందరికీ అభివృద్ధి ఫలాలు



నార్సింగిలో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఇపుడిపుడే అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలను కల్పించే దిశగా పనులు చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని 16వ వార్డులో రూ. 20 లక్షలతో మైనార్టీ కమ్యూనిటీ హాల్, రూ. 40 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ. 20 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, 7వ వార్డులో రూ. 60 లక్షలతో డ్రైనేజీ పనులు, 8వ వార్డులో రూ. 90 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 35 లక్షలతో అదే వార్డులోని వీకర్‌సెక్షన్ కాలనీలో మరో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 1.25 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, 17వ వార్డులో రూ. 70 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, 18వ వార్డులో రూ. 40 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బాలాజీనగర్ కాలనీలో రూ. 45 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, అదే కాలనీలో మరో చోట రూ. 44 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, 9వ వార్డులో రూ. 25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖయాదగిరి, వైస్ చైర్మెన్ జి.వెంకటేశ్‌యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయని, వాటిల్లో నివసించేందుకు వచ్చే వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. మున్సిపాలిటీలలో ప్రజావసరాల మేరకు నిధులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు అవసరమైన అన్ని రకాల పనులను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్‌రావు, జి.అరుణజ్యోతి, టి.నరేష్, ఆర్. ఆదిత్యరెడ్డి, జి.శివారెడ్డి, పత్తి ప్రవీణ్‌కుమార్, ఉషారాణి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పి.చంద్రశఖర్‌రెడ్డి, నాయకులు ఆర్.నర్సింహా, గోపాలగణేష్, హరిశంకర్, జితేందర్,ప్రియదర్శిని, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

10న న్యూఢిల్లీలో జరిగే ఓబీసీ ధర్నాను విజయవంతం చేయాలి

సుల్తాన్‌బజార్: ఈ నెల 10న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓబీసీ ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఓబీసీ ఉద్యోగుల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.దానకర్ణచారి, తాటిపల్లి పాండులు పిలుపునిచ్చారు. ఈ మేరకు హనుమాన్ టేక్డిలోని బీసీ సాధికారత భవన్‌లో సంఘం కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు దానకర్ణచారి మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం వెంటనే ఓబీసీ జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే రానున్న జనగణనలో కుల గణన, ఓబీసీ గణన చేయాలని కోరారు. సమావేశంలో కేంద్ర, ప్రభుత్వరంగ సంస్థల ఓబీసీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోల్కొండ ఏరియా ఆసుపత్రికి కళ్లకలక బాధితుల తాకిడి

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆసుపత్రికి కళ్లకలక సోకినవారు బారులు తీరుతున్నారు. గత నాలుగైదు రోజులుగా కళ్లకలక వచ్చినవారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నది. గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో కంటి విభాగం ఉండడంతో స్థానికులకు సౌకర్యంగా ఉంది. ఓపీలో గత మూడురోజుల నుంచి 60 నుంచి 70 మంది వస్తున్నారని ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్



హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

గోల్కొండ: కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్వాన్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. గోల్కొండ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రూ.8 కోట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు ప్రకటించారని ఆ నిధులు వెంటనే విడుదలయ్యేలా చూడాలన్నారు. జీఓనెం.118 ప్రకారం.. ఎండీలైన్స్‌లోని పాత మిలటరి క్వార్టర్స్‌ను వాటి యజమానులకు అప్పగించాలని ఆయన కోరారు. గోల్కొండ రిసాలాబజార్‌లో పాత పోలీస్ క్వార్టర్స్ నిరూపయోగంగా ఉన్నాయని, ఈ స్థలాన్ని 2బిహెచ్‌కే డిగ్నిటి ఇళ్ల నిర్మాణానికి కేటాయించాలని కోరారు. కార్వాన్ నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

ప్రతి డివిజన్‌లో ఓటరు నమోదు

డిప్యూటీ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీడీ నాయక్



వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన డిప్యూటీ కమిషనర్ డీడీ నాయక్

చార్మినార్: చార్మినార్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు ఓటరు నమోదు కార్యక్రమాలు చేపడతామని చార్మినార్ సర్కిల్-9 డిప్యూటీ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీడీ నాయక్ తెలిపారు. బుధవారం మొఘల్‌పురా జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని సర్కిల్-9 కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో డిప్యూటీ కమిషనర్ ఓటర్ల జాబితా, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ మాట్లాడుతూ.. ఓటర్లు స్థానికంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి చాముండేశ్వరి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సలావుద్దీన్ లోధి, కె.వెంకటేష్, మూసా ఖాసిం పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



సుల్తాన్‌బజార్ ఏసీపీని సన్మానిస్తున్న భజరంగ్ సేనా నాయకులు ఎస్ఆర్ లక్ష్మణ్ తదితరులు

సుల్తాన్‌బజార్: శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే శిక్షలు తప్పవని సుల్తాన్‌బజార్ ఏసీపీ బాల గంగిరెడ్డి అన్నారు. బుధవారం భజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్ ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టి బాలగంగిరెడ్డిని పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలగంగిరెడ్డి మాట్లాడుతూ.... సుల్తాన్‌బజార్, నారాయణగూడ, అఫ్జగంజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూస్తున్నామన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, నగర అధ్యక్షులు మనోజ్, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు



పోలీస్‌స్టేషన్ వద్ద మాట్లాడుతున్న సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రూపేశ్

సంతోష్‌నగర్: వాస్తవాలను నిర్ధారించకుండా తప్పుడు సమాచారంతో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం సరైంది కాదని..... పదేపదే తప్పుడు సమాచారాలను పోస్టు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రూపేశ్ హెచ్చరించారు. కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెల 31వ తేదీన సాయంత్రం రాంగ్ రూట్‌లో వస్తున్న యువకులను ఎస్సై పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి చితకబాదినట్లు వస్తున్న సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు బుధవారం ఆయన కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులు, ఫిర్యాదుదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్ కుమార్, కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



బీజేపీ నాయకుడు ఎం.విక్రమ్‌గౌడ్‌ను సత్కరించిన బజ్జు గోప్, విజయ్ యాదవ్‌లు

సమాజ సేవకే జీవితం

అబిడ్స్: సమాజ సేవకే జీవితం అంకితమని రాష్ట్ర బీజేపీ యువ నాయకుడు ఎం.విక్రమ్‌గౌడ్ పేర్కొన్నారు. ఎంజేమార్కెట్‌లోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా నిరంతరం పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శ్రేష్ఠ సంస్థను ఏర్పాటు చేసి గోషామహల్ ప్రజలకు పలు రకాల సామాజిక సేవలు అందిస్తున్న తెలిపారు. తన తండ్రి దివంగత మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ ఆశయ సాధనకై గోషామహల్ నలుమూలలా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంగీతంతో ఎంతో హాయి

గన్‌ఫౌండ్రీ: సంగీతం మనస్సుకు అహ్లాదం కలిగిస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో రాగమయి సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా యువ గాయకులు ఆలపించిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు, గాయనీ గాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

గోల్కొండ: ఉద్యోగుల సాదకబాధలు తెలిసిన మనిషి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆర్టీసీ మెహిదీపట్నం డిపో మేనేజర్ డివి.కృష్ణమూర్తి అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు సీఎం ప్రకటించడంతో బుధవారం ఆర్టీసీ బస్‌డిపోలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని ముఖ్యమంత్రికి తెలుసని ఆయన అన్నారు. నేడు ఆర్టీసీ లాభాల బాటలో పయనించడం వెనక ముఖ్యమంత్రి సలహాలు సూచనలు ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు.



ప్రజల సమస్యలు పరిష్కరించాలి

అఫ్జల్‌గంజ్: గ్రేటర్ హైదరాబాద్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బేగంబజార్ కార్పొరేటర్, బీజేపీ జీహెచ్ఎంసీ పక్షనేత గౌంటి శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ రోనాల్డ్ రాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

రోడ్డు పనుల పరిశీలన

బండ్లగూడ: ప్రజలు సౌకర్యార్థం నిర్వహించే అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర వెల్లడించారు. సన్‌సిటీ బాలాజీ పాపాలాల్ నుంచి రిచ్‌మండ్ విల్లా వరకు ఉన్న రోడ్డును అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ అధికారిని ద్వారా మాస్టర్ ప్లాన్ రోడ్ మ్యాప్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెచ్ఆర్‌డీసీఎల్ సంస్థ చేసే రోడ్డు పనుల గురించి తెలుసుకొని పలు సూచనలు సలహాలు అందజేశారు. టీపీఎస్ విజయలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.